COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్ధం/ప్రసారార్ధం :

విజయవాడ,
తేది : 13 డిశంబరు, 2022.

**మాండౌస్ తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**- సిపిఐ(యం)**

మాండౌస్ తుఫాన్ బాధితులకు ఆదుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నది.

పొగాకు లక్ష ఎకరాల్లో, మిరప 17 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. అరటి, శనగ రైతులకూ నష్టం జరిగింది. చిత్తూరు జిల్లాలో అనేక ఇళ్ళు కూలాయి, కొన్ని దెబ్బతిన్నాయి. పశువులు, గొర్రెలు మరణించడంతో అనేక మంది నష్టపోయారు. ప్రధానంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో పంట చేతికొచ్చే సమయంలో వర్షం విరుచుకుపడడంతో అప్పు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 3 లక్షల ఎకరాల్లో పనలపై ఉన్న వరి తడిసిపోయింది. ధాన్యం రాశుల క్రింద నుండి నీరు పారింది. మొలకలు వస్తున్నాయి. గోనె సంచుల కోసం రైతులు ఆర్‌బికెల చుట్టూ తిరిగినా ఫలితం లేదు.

మాండౌస్ తుఫాను తీరం దాటి రెండు రోజులవుతున్నా రాష్ట్రాన్ని వర్షాలు వదలలేదు. మరో వాయుగుండం రాబోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. తుఫాను బాధితులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో అమలవుతున్న పరిస్థితిని సమీక్షించాలి. తుఫాన్ వలన నష్టపోయిన వారందరికీ పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి